# బాక్స్ క్రికెట్ మాస్టర్స్ లీగ్

# మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

# షేక్ ఇమ్రాన్ పాషా




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 12 నుండి జరుగుతున్న బాక్స్ క్రికెట్ మాస్ట ర్స్ లీగ్ పోటీల్లో ఖమ్మం నగరానికి చెందిన షేక్ ఇమ్రాన్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలి చి అందరి దృష్టిని ఆకర్షిం చాడు. హెూరా హెూరీ పోరుగా సాగిన బాక్స్ క్రికెట్ మాస్టర్స్ లీగ్ పోటీల్లో క్రికెటర్లు ఒకరిని మించి ఒకరు తమ సత్తా చాటుకున్నారు. ప్రధానంగా ఈ నెల 19న జరిగిన ఫైనల్ పోటీలో అల్ఫా స్రైకర్స్ వర్సెస్ ఆష్రప్ 11 జట్ల మధ్య పోటీ రసవత్తరంగా సాగింది. ఈ పోటీలకు యువర్స్‌తెలుగమ్మాయిప్రాతినిధ్యం వహించగా ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఇన్ఫినిటీ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా ఈ పోటీలు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ నుండి ఈ పోటీలునిర్వహించారు. కాగా ఈ పోటీల్లో ఆల్‌రౌండ్ ప్రతిభ కనబర్చిన షేక్ ఇమ్రాన్ పాషా టోర్నమెంట్ మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచి తన సత్తా చాటాడు. మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన ఇమ్రాన్ ను పలువురు అభినందనలు తెలిపి ఆశీర్వదించారు. రాబోవు రోజుల్లో క్రికెట్ పోటీల్లో మరింతగా రాణించాలని కోరారు.

